# తపస్వి - క్రీడా/ సినిమా

తెలుగు దినపత్రిక

2026 అక్టోబర్ 3 శనివారం


# భారత్‌కు మరో రెండు స్వర్ణాలు




ఆసియా క్రీడల్లో శుక్రవారం భారత్ ఖాతాలో రెండు స్వర్ణాలు చేరాయి. మొదట బలమైన దక్షిణ కొరియా జట్టును ఓడించి, భారత మహిళల రికర్వ్ ఆర్చరీ జట్టు అదభుత ప్రదర్శనతో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. భారత బాక్సర్ లవ్లీనా, చైనా బాక్సర్ జియి బోహోను ఓడించి గోల్డ్ మెడల్‌ను గెలుచుకుంది.

## పాక్‌ను ఓడించి ఫైనల్‌కు..




హాకీలో డిఫెండింగ్ ఛాంపియన భారత్ ఫైనల్‌కు ప్రవేశించింది. ఆఖరి నిమిషం వరకూ ఉత్కంఠగా సాగిన పోర్టులో భారత్ 4-3తో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ పని పట్టింది. ఆట ఆఖరి నిమిషం దాకా స్కోరు 3-3తో సమంగా ఉన్నా మ్యాచ్ ముగియడానికి 45 సెకన్ల ముందు అభిషేక్ గోల్ కొట్టి 'బ్లూ టైగర్స్'ను గట్టెక్కించాడు. మ్యాచ్ తొలి క్వార్టర్‌లోనే కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ (5, 13వ నిమిషాల్లో) లభించిన పెనాల్టీ కార్నరును గోల్స్‌గా మలిచి భారత్‌కు 2-0 ఆధిక్యాన్ని అందించాడు.

## కడలిపై గెలిచిన కేరళ కజిన్స్




సెయిలింగ్ పురుషుల స్కిఫ్ ఈవెంట్‌లో కేరళకు చెందిన కజిన్స్ మను ఫ్రాన్సిస్, ప్రిన్స్ కురిసింగల్ నోబుల్ రజత పతకం సాధించాడు. తొమ్మిది రేసుల కాంబినేషన్ పోటీ ముగిసేసరికి భారత జంట మొత్తం 23 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి పతకాన్ని ఖాయం చేసుకుంది. ఈ పోటీలలో తక్కువ పాయింట్లు సాధించిన వారు విజేతలుగా నిలుస్తారు. చైనా (16 పాయింట్లు) స్వర్ణం గెలుచుకోగా, హాంకాంగ్ (24 పాయింట్లు) కాంస్యం అందుకుంది. ఎర్నాకులకు చెందిన ప్రిన్స్ నోబుల్ తండ్రి ఒక జాలరి.

## 2027 వరల్డ్ కప్ కోసం బీసీసీఐ మాస్టర్ ప్లాన్..




రాబోయే 2027 ఐసీసీ వన్డే వరల్డ్ కప్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ కైవసం చేసుకోవాలనే పట్టుదలతో బీసీసీఐ అడుగులు వేస్తోంది. టోర్నమెంట్ ప్రారంభానికి ముందు జట్టును సర్వసన్నద్ధం చేసేందుకు బీసీసీఐ ఒక ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసింది. ఇందులో భాగంగా వచ్చే ఏడాది జరిగే ఈ ఐసీసీ ఈవెంట్‌కు ముందు సౌతాఫ్రికా గడ్డపై ఆరు మ్యాచ్‌ల భారీ వన్డే సిరీస్ ఆడేలా షెడ్యూల్ రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. 2023 వన్డే ప్రపంచ కప్‌లో ఫైనల్ వరకు వెళ్లినప్పటికీ ఆస్ట్రేలియా చేతిలో ఓడి రన్నరప్‌గా నిలిచిన భారత్, ఈసారి ఎలాంటి లోపాలు లేకుండా ట్రోఫీని గెలవాలని భావిస్తోంది.

## హనుమాన్ అంశ్ తెలుగు రిలీజ్




హిందీలో సంచలన విజయం సాధించిన హనుమాన్ అంశ్ తెలుగు వెర్షన్ రిలీజ్‌కు లైన్ క్లియర్ అయ్యింది. ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ ఈ సినిమా తెలుగు వెర్షన్‌ను తీసుకొస్తుంది. ఎట్టకేలకు ఇది అక్టోబర్ 09న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ మేరకు హోంబలే ఫిల్మ్స్ అధికారికంగా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఎంతోగానో ఆదరించిన ఈ సినిమాను తెలుగులోకి తీసుకురావడం సంతోషాన్నిచ్చే విషయం అని వెల్కొంటూ హోంబలే ఫిల్మ్స్ ఎక్స్‌లో పోస్టు చేసింది.

## 'తత్త్వం' మూవీ రివ్యూ..




గ్రామీణ వాతావరణం నేపథ్యంలో ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేసే సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందిన చిత్రం 'తత్త్వం'.